యీసభ అధ్యక్షత పదవికొరకై యిక్కడినుండి మౌల్వీనవాబు ఫీకియార్ జంగు బహాదుర (మొతెమదుఫినాన్సు) గారు వెళ్లిరి. మరియుయీసభలోచేరుటకు యిక్కడినుండియీ దిగువవారు పోయిరి మౌల్వీనవాబు మసుజంగుబహదురుగారును, నవాబు మానిక్ యారుజంగు బహదురుగారును, ఖాన్ బహదురు అహమదు అల్లావుద్దీన్ గారును, శ్రీయుత పింగిలివెంకటరామారెడ్డిగారును, శ్రీయుత దస్నాడీ ఇటాలియాగారును, శ్రీయుత పి. పి. తారాపూరు వాలాగారును ఉండిరి. తర్వాత సెంట్రల్ బ్యాంకు ఏజంటుగారగు శ్రీయుత ఖామస్ గారు ఉపన్యసించిరి తర్వాత నవాబుఫీకియారుజంగు బహదురుగారుకూడా ఉపన్యసించిరి అనంతరం బ్యాంకు ఉద్యోగస్థులవైపునుండి స్నేహితులకు విందొసగబడెను.

నోటు:—

నవాబ్ ఫకిర్ యార్ జంగ్ బహాదర్ (మొతెమద్, ఫైనాన్సుశాఖ)గారును, సెంట్రల్ బ్యాంకు ఏజంటు ఇ దామన్ గారును ఇచ్చిన ఉపన్యాసములు రాబోవుసంచికలో ప్రకటింపబడును.

ఆంధ్రనిధికి విరాళములు

రామారెడ్డి గ్రామము వాస్తవ్యులగు ఈక్రింది సోదరుల ఆంధ్రనిధికినాము కేంద్రసంఘ ప్రచారమునకు అనుగ్రహించి యిచ్చిన పైకము వందనములతో వందకొను చున్నాము. ఇట్టి దాతల యౌదార్యము ప్రశంసార్హము:—

శ్రీయుత మానేటిలింబయ్య / శ్రీయుత మద్దాల రాజారాంగార్లు	౧
,, అయ్యవారు వేంకన్నగారు	౨
,, లింబారెడ్డిగారు	౨
శ్రీమతి రుక్కమ్మగారు	౧
,, వేంకటరాజమ్మగారు	౧
మొత్తము రు:	7

ఆంధ్రకుటీరము ⎫ మా. హనుమంతరావు
౪–౨–౪౩ ఫ. ⎭ కార్యదర్శి

సుంకపు బంట్రౌతుపై దెబ్బ

౧౦ తే రోజు ఒక యువకుడు పాగబండిలోనెక్కి నాంపల్లీ నుండి నగరము వచ్చుచుండగా దారిలోవుండిన సుంకపు శాఖవారు అతనిని మాలు చూపించుటకై ఆపిరి. యువకుడు అతనిబంట్రౌతును దెబ్బలుకొట్టెను. ఈసంగతి మొహతమీం సుంకపుశాఖగారికి తెలిసి వారు కొత్వాలుబల్దాగారికిని సదరు వాజం కొత్వాలుగారికి యొసగించిరి. ఇకముందు యేమికాగలదో.

వైస్రాయిగారి రాకకు వీర్పాట్లు

హైద్రాబాదు ౧౮ తే.–యీరోజు కొత్వాలు శాఖ ఉద్యోగస్థులును మరియు పబ్లిక్ శాఖవారును వైసరాయిగారు దయచేయగలరని నగరము తనిఖీకొరకు వైసరాయిగారు దయచేసిన సమయమున పాఠశాల బాలురు కూర్చుండుటకై తగుయేర్పాట్లు చేయుటకొరకు వీరివెంట విద్యాభ్యాస శాఖ వారునుకూడా ఉండిరి

౯ రూపాయిలకై ౧౦౦ రూపాయలు నష్టము

హైద్రాబాదు ౧౮ తే.–సుంకపుశాఖ నాంపల్లిఅమీన్ గారగు శ్రీయుత పాలన్ గారు ఒకయువని మెత్త [తలదిండు] లో ౯ తొమ్మిదిరూపాయిల ముత్యములు కస్తూరి దుడ్డీస మయమున తీసుకొని సుంకపుశాఖ మొహతమీంగారికి తెలుపగా వారువచ్చి పంచనామాచేసి యువకునికి ౧౦౦ నూరు రూపాయిలు జుర్మానా విధించిరి

ఉద్యోగ విషయములు

శ్రీయుత రఘునాథరావు మున్సరం మొహతమీం సాహెబ్ లింగుసుగూరుగారు పించిన్‌పై వెళ్లుటకు దరఖాస్తు ఇచ్చియున్నందున వీరికిబదులు. అమీనుగా వుండబడిన బ్రిజ్‌మోహన్‌లాల్ గారిని మున్సరం మొహతమీంగా యేర్పాటుచేయ నయినది.

నగరములో ప్లేగుస్థితి

హైద్రాబాదు ౧౮ తే.–స్పెషల్ ప్లేగు ఆఫీసరు గారి వద్దనుండి యీవిధముగా తెల్పుచున్నారు సీతారామపేటలో ఒకరు హర్దాన్‌గోపాలదర్వజములో ఒకరు ప్లేగుచె అపరింపబడినారు ఒకరు మరణించినారు

మొత్తము (౩) అపరింపబడినవారు (౧) మరణించినవారు (౪) వైద్యశాలలలో ఔషధసేవ చేయుచున్నారు

౭౧౫౦ జనులు టీకాలు తీయించుకొనినవారు మొత్తము ౮౧౨౬౭

(సుబహ)

కృష్ణదేవరాయల ఆంధ్రభాషానిలయము

ఈక్రింద పేర్కొనబడిన గ్రంథములు శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయమున ఇటీవల చేర్చబడినవి

౧ శ్రీమదాంధ్ర మహాభారతము సటీక (భారత గ్రంథమాల ప్రచురణము) ఆది సభా అరణ్యపర్వములు
౨ శ్రీవివేకానందస్వామి జీవితము రెండు భాగములు
3 గాంధిగీత
౪ తెలుగుసీమ
౫ వికేజయము నవల మొదటిభాగము

ఇ. శతారామరావు
గౌరవకార్యదర్శి.

శ్రీకృష్ణదేవరాయల ఆంధ్రభాషానిలయపు వార్షికోత్సవము డిశెంబరు నెల ఆఖరులో జరుగునని తెలియుచున్నది.

మంగలివాండ్లు

(చిత్రగుప్తుడు)

నాయీ బ్రాహ్మణులు

మంగలివాండ్ల చరిత్ర వ్రాయవలెనని బహుకాలముగా నాకభిప్రాయముండెను. కాని యీనాడు క్షురకశాస్త్రము చర్చించుటకు నక్షత్రములు కూడివచ్చినవి. నక్షత్రములు మన హిందువులలో చాలపనిచేయునట్టివి. అవి వక్రించినచో ప్రతివానికి చాలకష్టములు కలుగును. పురోహితులను కూలిపెట్టి వగ్రహపూజలు శాంతిహోమములు చేయించవలెను. అట్టియతు పేకనే క్షౌరమునకుకూడ మంచినక్షత్రము కావలెను. నాకెక్కలో మాత్రము నక్షత్రముల జమాఖర్చులు లేవు. ఎప్పటికిని కూడని దినములలో చెడ్డనక్షత్రములలోనే క్షౌరము చేసికొందును. అందుచేత మంగలివాండ్లకు నాపై చాలగౌరవము కలదు. మరియు వారిసాయంకాలపు గోష్ఠిలో నన్ను నవ్వాబ్ ఉస్తర్ యార్ జంగు బహాదరు అని చెప్పుకొందురట. మంగలివాండ్లకు వాండ్ల కత్తులకు నక్షత్రములకు మైన సంబంధమున్నదా అని నేను పలుమారులాలోచించినాను. మూలకారణమేమన వేదకాలములో బ్రాహ్మణులే — అందు యజ్ఞాములు చేయించు విప్రులే — మంచి అనుభవము కత్తిసాము నేర్చిన — మంగలికత్తి సామేసుమండీ — మంగలివాండ్రై యుండిరి. వేదకాలములో బ్రాహ్మణులే వివాహములో తద్దినములో "క్రియా కర్మలు" చేయించు "కర్తలు" కాన వారే స్వయముగా క్షౌరముచేయవలసినదిగా నుండెను. ఆట్టకారణముచే మునుపు డా బ్రాహ్మణులు వేదమంత్రములు చదువవలసినదిగా నుండెను. ఈ రహస్యమును గుర్తించియే యిప్పుడు మంగలివాయరులు తాము "నాయీ బ్రాహ్మణులము" అని చెప్పుకొనుచున్నారు.

భోగము బ్రాహ్మణులు

[illegible] అయ్యవారి [illegible] మంచి [illegible] బ్రాహ్మణులు కావలెనని ప్రయత్నించుచున్నారు. ఇటీవల ఆంధ్రదేశములో కమ్మలలో కొందరు వైదికులు బయలుదేరి తాము కమ్మబ్రాహ్మణులమని చెప్పుకొనుచున్నారు. ఈవిషయమై [illegible] వేశ్యాపుత్రుడు తనకులమును విచారించిన కమ్మబ్రాహ్మణునితో తాను భోగము బ్రాహ్మణుడనని చెప్పకోవగా అసంబంధమని కమ్మ విచారించెనట. భోగము బ్రాహ్మణుడిట్లనెను. "అయ్యా మాతల్లి భోగముది. ఒక బ్రాహ్మణుడు మా అమ్మనుంచుకొనినాడు. ఆ బ్రాహ్మణునికే నేను పుట్టినానుకదా ఇంక ఏ కట్టుకమ్మ బ్రాహ్మణుడనో చెప్పుమరి విడబాము గాని" అన్నాడట!

సదూహ్యములు

ఈకథ అట్లుండనీ. ఎవరేమన్నను మంగలివాండ్లు బ్రాహ్మణులైనారు. మేమే అసలు బ్రాహ్మణులమని వారివాదము కాని స్మృతికాలము నాటికి వారు పలుకు [illegible]. మనుస్మృతిలో మంగలివాండ్లను సదూహ్యములలో [illegible].

దాసనాపితగోపాలకుల మిత్రార్ధసీరిణః
ఏతే హ్యాద్రేషు భోజ్యాన్నాః యశ్చాత్మానం నివేదయేత్

అన్నారు. అప్పటికిని ఏదియేమైనను బ్రాహ్మణుల [illegible] మనువుగారి యభిప్రాయమై యుండెను. కాని యిదెప్పుడు [illegible] వారు [illegible] మాచుచున్నారు.

రాజపుత్ర జమీందారులు

నిన్న నేను [illegible] మంగలివాండ్ల [illegible] రాజపుత్ర [illegible] వారమని నిర్ణయించికొనినారు. దీనికి కారణముండినోపు. రాజులకు కత్తులకు అవినాభావ సంబంధము కలదు. మంగలికత్తులకును [illegible]. "సిగ చాయిదవాళ్లు" చాల భయంకరమైన పను [illegible] ఆనమకొండ [illegible] మోక్షమార్గము చాల కష్టసాధ్యమైనదని చెప్పేను అది మంగలికత్తి [illegible] మువంటిదని చెప్పినారు.

"క్షురస్యధారా నిశితా దురత్యయా
దుర్గంపథస్తత్కవయోవదంతి"

ఇదికాకుండ [illegible] కాలములో [illegible] మంగలివారు [illegible] పరిగణింపబడినారు.

ఆమరసింహుడు (క్షత్రియులకు [illegible]) తనవారు [illegible] మంగలివాని పర్యాయపదము [illegible] చెప్పినాడు.

"[illegible] క్షురీ ముండీ దివాకీర్తి నాపితాంతావసాయినః"

దివాకీర్తియను పదనిర్వచన మిట్లున్నది

"రాత్రౌన విచరేయుస్తే గ్రామేషునగరేషుచ
దివాచరేయుః కార్యార్థం చిహ్నితా రాజశాసనైః"

ఇంకొక విశేషమేమన ఏదివాకీర్తులనబడు మంగలులు చండాలతుల్యులనిగా మనువుచెప్పియున్నాడు ఎట్లన

"దివాకీర్తి ముదక్యాంచ పతితంసూతికాం — తథా
శవంతత్ స్పృష్టినచైవ స్పృష్ట్వా స్నానేన శుధ్యతి॥"

వారిని ముట్టినస్నానము చేయవలెనని యున్నది. నాపితయనుపదముకూడ నింద్యముగనే భావింపబడినది.

"న ఆప్నోతి పరలోకాన్ నాపితః" అనిపురాణము పంచతంత్రములో ఏక్రింది శ్లోకమును గమనించిన తెలియును.

"నరాణాం నాపితో ధూర్తః పక్షిణాంచైవ వాయసః
దంష్ట్రిణాంచ శృగాలస్తు శ్వేతభిక్షుస్తపస్వినాం॥"

అంత్యావసాయి అనుపదముకూడ చండాలసూచకమే (అంతేచ జాతియాం గాను సీమాయాంం అవకాశే తేప్యతి)

శ్లో॥ నిషాద స్త్రీయు చండాలాత్పుత్రమంత్యావసాయినం
శ్మశానగోచరం సూతే బాహ్యానామ పిగర్హితం॥

అనిమనువు చెప్పుటచేత చండాలునకు నిషాద స్త్రీయందు పుట్టినవాడు అంత్యావసాయి యనియు వానికి చండాలుని కన్నను హీనమైన శ్మశానపాలన వృత్తియనియు నిర్ణయించినారు.

ఇదియే నిజమైన మన మంగళ్ల వృత్తి. శ్మశానము కాచుటకుకూడ అమరసింహుడు క్షురకుని పర్యాయపదములలో ఏపదముల [illegible] సమూలముగా [illegible] యూహింపజాలము.

నేడును సాధారణముగా మంగలిని సంస్కృతములో అంబష్టుడని యిందురు అంబష్టునుగురించి యమస్మృతిలో నిట్లున్నది

"అంబష్టా వైశ్యాద్విజన్మనోః"

వైశ్య స్త్రీకి బ్రాహ్మణునికి పుట్టినవాడు అంబష్టుడు. మరియు ద్రావిడులు మంగలిని "అంబటన్" అని యందురు ఇట్లు మూచిన పై చండాలసూచక పదములు మన మంగలివారికి వర్తించవు

జర్రాహ్ సర్జన్

వీరికి మంత్రైవైన సరియైన [illegible] మంగలివాడు మనదేశములో చాలఆవసరమైన ముఖ్యవక్తి అని చెప్పకతప్పదు. అతడు కేవలము క్షౌరముచేయుటయే కాక జీవనము గడుపువాడుకాడు అతనివృత్తులు ముఖ్యమైన వింకను కలవు. అతడే శస్త్రచికిత్సకుడు జైనుల వైద్యులు మనదేశమున కపకారము చేసిన విషయములలో వైద్యశాస్త్రమును నాశనము చేసినదొకటి యైయున్నది. శస్త్రచికిత్స మంచిదికాదని బ్రాహ్మణులును [illegible] వైద్యులును వదలుకొనిన తర్వాత అవిద్యమంగలివానిసొమ్మైపోయెను. ఇప్పటికిని పల్లెలలో ప్రమాణములమగా యుండవలెనన్న మంగలివానినే పిలుతురు. మంగళ్లు ఇన్ని సర్జనులు ఎన్నిసారా తీర్మానములు చేయుదురు గాని బ్రిటిషు గవర్నమెంటువారికి [illegible] సర్జనుల పదవులపై మంగలివారికే నియమించి [illegible] తీర్మానించవలెనో తెలియరాకున్నది. శస్త్రవిద్యయేకాక మంగళ్లు శుభాశుభకార్యములందును సహకరింతురు. పెండ్లిండ్లయందు మంగలిని పిలువవలెను. ఏ కార్యమైనను మంగలి [illegible] జరుగదు.

ఆయుధముల జాబితా

ఒక మంగలివాని ఆయుధ పరికరములనుగురించి కొన్ని విచారించితిని. అవి నాలుగువిధము లనవచ్చును.

౧. క్షౌరోపకరణములు. ౨. చర్మశోధని
౩. మాంసశోధని. ౪. శల్యశోధని

కొన్ని కత్తులు కేవలము [illegible] కొరకును, కొన్ని చర్మమును, కండలు సమయమునకు వచ్చిన ఎముకలనుకూడ భేదింతుమను. మన పల్లెటూరి మంగళ్లదగ్గర ఈ సామాన్య విద్యయు [illegible]. [illegible] కోసికొనుచున్నవాడు [illegible] శస్త్రచికిత్స [illegible] పోవలెను [illegible] అకస్మాత్తుగా [illegible] తరువాత [illegible] నొప్పి [illegible] క్రొత్త [illegible] వ్రణము [illegible] తర్వాత [illegible] ఒకరోజు [illegible] నియమము [illegible] ఒకరు [illegible] పాప్యులర్ [illegible] మంగలులలోనే [illegible].

మను ప్రారంభింపవలెనని మడిపినాడు. మనజాట్లు మంగలి చేతిలో దొరకును. వాని యిష్టమువచ్చినట్లు మెప్పవాయుచున్నట్లుగా వంచి యెత్తి త్రిప్పి దించినా వాభీభత్సముగా మనల కట్టబెట్టును. మెడపట్టుకు చుట్టుతిప్పును. అక్కడక్కడ తన ప్రతాపచిహ్నములు లేకుండని యెట్లని మంచినుంచి కొట్టువేయును ఏమిరా అని కోపగించుకొనిన పెంట్రుకలవలన చిగిలినదిస్వామీ ఏమీ పర్వాలేదులే అని సమాధానము చెప్పును

క్రాఫ్ఫుల రకములు

ఈ యువకులనుండి తప్పించుకొన గానీయే సహాయములేమి పయనని నరకకూపమునుండి వచ్చినతర్వాత దేవతలు పైకెలాగుటకు అలంకారము [illegible] లేకని నిరాకరించినను మానెయుని యిటీవల సంస్కారయుతమైన క్రాఫ్ఫులు పెట్టుకొన్నారు ఈ క్రాఫ్ఫులలో నానారకములు బయలుదేరినవి ఎండకాలము క్రాఫ్ఫు (Summer crop) కటిక క్రాఫ్ఫులు (సాహెబులు ఎండకాలమున వడదెబ్బ తాకముగా [illegible] కొరిగించుకొనునట్టిది) గొరెకొమ్ము మన్నకొమ్ము క్రాఫ్ఫులు పక్కపాపటలు నడిమిపాపటలు ఎంపాలు, నానావిధములగు ఫ్యాషన్లు బయలుదేరినవి అటువిధముగా మీసములుకూడా చాలా తమాషావి బయలుదేరినవి గొప్పమీసములు (ఇవి బెంగుళూరులో [illegible] షము) లవంగమీసములు, పక్షికాస్త్ర [illegible], కైజర్ ఫ్యాషనుల మొదలగునవి కలవు.

తిరుపతి క్షౌరము

ఇవన్నియు నిట్లుండ తిరుపతిక్షౌరము అనునది చాల ప్రసిద్ధమైన క్షౌరము తిరుపతిలో ప్రముఖకాకముల్లవుల [illegible] మగవారెగనే [illegible] మున్నగా కొరిగించుకొనుచు కొరిగించుకొనువారు హెచ్చు మంగళ్లయెన్ను ఆనుపత ప్రతిమంగలి యొకరిన [illegible] మందికి క్షౌరము చేయును ఒకనికైన నొకటి రెండైనను గాయములు పోవును ఈ ప్రకారముగా కొంతకొంత కొడుకును [illegible] పంపించేయుచుండును అందువలనే యీనామెప్రసిద్ధి యున్నది

ఆవిచ్ఛిన్న తాపచ్ఛేదకము

గడ్డము గొరుగునప్పుడు మాత్రము మంగలివాని కాళిదాసు మనగడ్డముల "ఆవిచ్ఛిన్న తాపచ్ఛేదక" సంబంధముండును. గడ్డమును గొరుగుచు తన కాలికొక్క పక్కన సానపెట్టుచుండును. అకారణముగా మరల గడ్డము పెరుగును.

మంగలివారిని క్షౌరముచేయునప్పుడు చాలా "ఖుషామదు" చేయవలెను. మా గ్రామములో నొక కోమటి గొంతు క్రింద కత్తి వచ్చినప్పుడు చాల ఔదార్యముతో మంగలికి వానికొడుకు అప్పుడు, మంచిదని [illegible] యిచ్చినట్లు వాగ్దానముచేయుచుండును. మంగలికి కోపము వచ్చినా కత్తి నిక్కారము తీసి నాపత్తి యువిమిన యింక చెప్పవలసినదేమున్నది. తెలివాడు [illegible] నాలుగు దమ్మిల నాలుగు వచ్చె [illegible] ఇమ్మని కంగా సంచి [illegible] సోంగడి బుజాన వేసి కొని లేచిపోవును. ఇటీవలనే యొకమంగలి యొక సనాతన బ్రాహ్మణుని జుట్టుప్రమాదవశమే భ్రాంతిగా [illegible] బ్రాహ్మణుడు మరల జుట్టు పెరుగువరకు [illegible] పత్రికలలో చదివితిని. పెంట్రుకలను కనికరము [illegible] గా [illegible] తెలియదు.

ఒకమహానమ్మక్రింద [illegible] స్త్రీ [illegible] గడ్డము [illegible] వాడు [illegible] కొన్ని [illegible] చాలసాసు సంస్థ [illegible] ప్రవేశము [illegible] అంగుళముకూడా తగ్గింపు చేయుమ అన్నాడట.

పెంట్రుకల సరుకు

ఇప్పుడు కాలము చాల మారినది [illegible] ఫ్యాన్సీ మంగలివాడు [illegible] ప్రాతకాలమునే [illegible] నుండెదెను. ఇప్పుడు [illegible] ఆనగా సంస్కారములని [illegible] మంగళ్లు [illegible] ప్రకటించుచున్నారు, [illegible] చేసికొనుచున్నారు.

ఆంధ్రదేశములో [illegible] మంగళ్లు [illegible] ముగా [illegible] వికల్పముకలదు [illegible] ప్రాచీనకాలమున [illegible] రాయలవారు [illegible] అనుకొందము. నేనుచే [illegible] తరకముగా వాని శుద్ధియు [illegible]

కాని కొంతకాలము తెనాలి రామలింగడు నల్లకుక్కను తెల్లకుక్కను గా చేయుచున్నానని తమాషాచేసి యామంగలి స్త్రీయను గుట యట్టిచేయని అడ్డుతిగిలినాడట బహ్మాములో పూర్వము గాశిధను సర్వాంగక్షౌరము చేసిన ధూర్త మార్జాముకథను విన నువారు వయచేసి యొకమారు అరేబియన్ నైట్సు కథలలో చదువ చదవవలయును.

ప్రాచీన కాలమునుండియు బ్రాహ్మణవితంతువులే మ నదేశ స్త్రీలలో క్షౌరము చేయించికొనెడివారు వారికె తీని ము టుటలు మంగలివారికె హక్కుండెడిది. ఇప్పుడన్ననో పాశ్చాత్యదేశములలో వయసు స్త్రీలు పెండ్లియైన స్త్రీలు నెత్తి మున్నగా గొరిగించుకొనకున్నను నంపికొలపు క్రాపులనుమా త్రము చేయించుకొనుచున్నారు

తీర్మానములు

ఇప్పటికే యీచర్చ క్రమించినది వ్రాయవలసిన దింకను గొల్లవేషముకథయంత కలదు కాని మాపాఠకులకు విసుగుకలుగునని తలచి యింతటితో నిచర్చనువదలి మంగలి వారియుందెప్పుడేడిన సభచేసిన యీక్రింది తీర్మానములో అన్యత్వ తావకముండియో బహు జనాభిప్రాయముచేతనో గావింప బడెనని కోరుచున్నాను

౧ రాజకీయ నేరములందును, ఆత్మహత్యలందును, పరస్పర కలహములందును మంగలికత్తి ఉపయోగింపబడుచున్న ది కాన నాయీలు తప్పతక్కినవారు మంగలికత్తుల నుపయోగింపరాదని యిట్లుపయోగించువారు ముందుగా సర్కారువారి లైసెన్సు పొందవలయుననియు ఆయుధశాసనములో (Armsact) నొకదఫా (Secfien) హెచ్చుగా చేయవలెను (కేవలము బ్రిటిషిండియాలోనే కాక యిప్పుడు హైదరాబాదులో కూడ ఆశాసనము అమలులోనికి వచ్చినందున హైదరాబాదు కొత్వాలుగారికిని జిల్లాపోలీసు అధికారులకు ఈ తీర్మానము నకలుపంపవలెను)

౨ విద్యాధికులు, ఉపాధ్యాయులు వకీలు మున్నగు మాతృవాచార పరాయణులు తమగడ్డములు తామే కొరుగుకొనుచున్నందున నాయీలయొక్క కులవృత్తికి భంగము కలుగుచున్నందున ఆట్టి మూరద్దీవారిపై ఇజ్జత్ దావాలుచేయ చాలాను దె యుంచవలెను

౩. బ్రాహ్మణ వితంతువులు మరల యిప్పుడు వివాహముచేసికొని నెత్తి గొరిగించుకొనుట మానివేసినందున నాయీ బ్రాహ్మణ దాయములో చాలనష్టము కలిగినది కావున నీను నూ ఆట్టి వితంతువు మరలమరల వివాహముచేసికొనిన ను వారిని పూర్వమువలెనే నెత్తి గొరిగించుచుండవలెను లేదా రాజకీయ వితంతూద్వాహ శాసనమును రద్దుచేయవలెను (హైదరాబాదులో చటము మున్సిపాలిటీలోనున్నది కావున యీసంకల్పమునకు ప్రవేశపెట్టుటకై శాసనసభ్యులకుకూ తీర్మానప్రతిని పంపుట కర్తవ్యముల కిదకొర మాయనైనది

౪ బాహ్యాహారము, గోమహారి నీటిపురుగు మొదలగు పస్తువులు బాజారులలో నిచ్చుట చూచినను అమ్మచున్నారు వాటిని పట్టించి వెంట్రుకకటుటియుట ఆరోగ్యము చెడగొట్టును కావున నట్టిఅమ్మినవారిని కొనినవారిని నేరుగా జైలుకు పంపుటకై యొక అర్డినెన్సు చేయవలెను (ఈ తీర్మానము ఇప్పటి ప్రైమ్మినిస్టరుగారికి రిజిస్టరుగా పంపుటకై అధ్యక్షులు కోరపడియున్నారు

౫ కైమలు మూతిగడ్డము నెత్తిపైకందు వెంట్రుకల ముడులకవేసి కొనుచున్నారు వారు అహింసా తత్వమును బోధించువారైనను ఆత్మహింసచేసి కొనుచున్నారు ఈయాచారము ఉపద్రవకరమైనట్టిది స్త్రీలుకూడ నేర్చుకొనినట్లైననిది దేశము అరాచకమగును, కావున నిదురాచారనిరోధమునకై ఆత్మహింసా నిరోధక శాసనము (Prevention of Crueltf to self aet) చేయవలెను (కోటు—బ్రిటిషిండియాలో నీశాసనములగునో వాటినే హైదరాబాదు వారు నకలు చేయుచుందురు కావున బ్రిటిషిండియాకన్న ముందే మనవద్ద ఈశాసనమైనట్లైన వారికీమనము మార్గదర్శకులమగుదుమను సూచనతో నితీర్మానము శాసనసభా కార్యదర్శిగారికి పంపుటకు అధ్యక్షులకు ఆజ్ఞయొసగ బడినది.)

౬. ఇకమీద జిల్లా సర్జనుల యుద్యోగములన్నియు నాయీ బ్రాహ్మలకే యియ్యవలసినది (మేము క్రొత్తవిధపు బ్రాహ్మలము గాన బ్రాహ్మబ్రాహ్మలకు అన్ని మతములవారికి జాతులవారికి కోరిలిచ్చిన తర్వాత ఏమైనయుద్యోగము మిగిలి నవిమ్ము గద్దీమాకు వర్తింపకూడదు)

౭ బ్రిటిషు గవర్నమెంటువారు రాయిబహదూరు, దీవానాబహదూరు మున్నగునిస్సారపుబిరుదులనిచ్చుచున్నారు. మేము ఇటీవల నిర్ణయముప్రకారము రాజపుత్ జమీందారీ వంశ మవారముకొన నాకిచ్చుబిరుదులు ప్రత్యేకముగా నవీనము గాను డవలెను రెండుచేతులతో సమానముగా క్షౌరము చేయు వారికి „సవ్యసాచి” అనియు, గంటకుసూరు గడ్డములను నున్నచేయువారికి శతఘ్నియనియు స్వదేశకత్తులతో (౧౫

కొట్లవరకు మాఫ్—అనగా బారాఖూన్మాఫ్) ముంచి „ఖడ్గ దనపు” క్షౌరముచేయువారికి „షంషేర్ జంగ్ బహాదర్” అని యు తిరుపతి కులసోదరులకు తీవ్ మార్గానుల నిర్ణయము వీటిచేయు తరబడిరుదరుల నియ్యవలెనని బ్రవృత్తతపు ఇండియా సెక్రెటరీ యు సహాయుగారితో హోరాహోరిగా సుత్తర ప్రత్యుత్తరముల జరిపి యంగీకారమును పొందవలెను

౮. గాంధీగారు స్వయముగా క్షౌరముచేసికొను చుండి యు తాను హరిజనుడని చెప్పికొనుట విచారకరము వారిక ముందు గాంధీనాయీ అని చెప్పికొనవలయునని సవినయముగా ప్రార్థింప బడుచున్నారు (తీర్మాన ప్రతివారి కార్యదర్శి పార్షదులుగారికి పంపవలెను)

౯ వల్లభభాయి పటేలుగారు జైలులో క్షౌరము చేయుటకై ప్రార్థించినను సర్కారువారు అనుమతి యియ్యలేదని వినిచాల విచారము కలిగినది వారికికముందైనను సెలవీయవలెనని యీసభ కోరుచున్నది (కానిస్తు మనగా సర్దారుపటేలుఅని వారు నామకరణము మారగా హజ్జామ్ పటేలుఅని వారు నామకరణము చేసికొనవలెను)

౧౦ దక్షిణదేశములో సర్వాంగక్షౌరము (ఆక్షేపణీయ ప్రదేశ క్షౌరమును మనవారుచేయుచున్నారు ఇదిచాల గర్హ్యము, నింద్యము తుచ్ఛము జెంటచేయనిని మానుకొనవలెనని మన ఆరవ అంబట్ల సోదరులకు హెచ్చరింపనైనది

కరీంబాయ్ మిల్లులు

తమ హక్కులకై వాటాదార్ల ఘోష

బొంబాయి వాటాదార్ల సంఘము యొక్క ఒక ప్రకటనలో క్రిందివిషయములు గలవు—

౧౯౩౩ అక్టోబరు ౭వతేదినాడు కరీంబాయ్ వర్గములోచేరిన అన్ని మిల్లుకంపెనీల వాటాదార్ల సామాన్యమైన సభ జెసరి కరీంబాయి మిల్లుల వాటాదార్ల పెట్టుబడికి నష్టములే కుండుటకై కమిటీ ఏమిగాని చేయుటకు అధికారముకల్గియుండునని తీర్మానము చేయబడెను.

౧౯౩౩ సెప్టెంబరు ౩౦వ తేదినాడు ఫ్రాన్సిస్, సిలో ను క్రెసెంటు, జరీంబాయి, పఠాన్, ఫజల్ భాయి ఇండియను బ్లీచింగు కస్తూర్చంద్, మజీయుపెర్ల—ఈ మిల్లులయొక్క ప్రకృష్టి విరూర్చి కరీంబాయిన వాటాదార్ల సంఘమునకు ఎక్కజేయుటకు ముందు తెలిపినట్లు సభలో చెప్పబడెను, ఆతేది మొదలుకొని కమిటీవారు ఈవాణిజ్యాలమూలక చదివి వాటివలన కనుగొన్న ఫలితములను ప్రకటించిరి ఇవి ౧౯౩౩ అక్టోబరు ౧౧వాటి ఒకప్రకటనలో నున్నవి వీటివలన ఒక్క యిండియను బ్లీచింగుమిల్లులు తప్ప తక్కినవాటి కిన్నిటికి పూర్వ సంవత్సరాంతపు లెక్కల ప్రకటించినప్పటి నుండియు నష్టమే సంభవించుచుండినట్లు తెలియుచున్నది

కమిటీవారు ౧౯౩౩ అక్టోబరు ౧౭వ తేదీల జాబులో డైరెక్టర్లు వసూలకు కారణములను వివరముగా చెప్పవలెను కోరుటయేకాక కొంతమంది వాటాదార్లు ఇద్దరు ముగ్గురితో కలసి కమిటీయె మిల్లుకంపెనీలన్నిటియొక్క స్థితి పరిశీలించుట ఆవశ్యకమని వ్రాసిరి. అయినను అన్నిమిల్లుల ను పరిశీలించుట అలక్ష్యము కావచ్చును, కాబట్టి మొదట మేనేజింగు ఏజంట్లు జర్భయ్, మరియు క్రెసెంటు మిల్లులగూర్చి విచారణ జరుపుటకు ఆంగీకరించవలెనని సూచింపబడెను. మరియు ప్రస్తుతము మేనేజింగు ఏజంట్లు మిల్లుకంపెనీల ఋణములను చెల్లించలేక సరిగా వాటిపనులను జరిపింపజాలనందువల్ల డైరెక్టర్లు వారిని పనినుండి తొలగింపదలచినా రాయను ప్రశ్నకూడ వేయబడెను. రెండును జవాబిచ్చినవారు కరీంభాయ్ కంపెనీల సొలిసిటర్లు వారు ౧౯౩౩-౧౧-౧౯ ది నాటి జాబులో డైరెక్టర్లు కమిటీవారు ఏర్పరచిన కొందరు ఫజల్భాయ్, క్రెసెంటు మిల్లుల వాటాదార్లతో సంప్రదించుటకు యిష్టపడుదురని తెలుపబడెను

ఆప్పుడు కమిటీ కొందరుప్రతినిధుల నేర్పకొనగా వారును డైరెక్టర్లను కలిసి తే ౧౯౩౩-౧౧-౨౧ ది నాడు సభచేసిరి. ఈసభలో వాటాదార్లసభయొక్క ప్రతినిధులకు డైరెక్టర్లు ఎంత ప్రయత్నించుచున్నను తగినటువంటివారు మిల్లుల నిర్వహణమునకు సమర్థులు చిక్కలేదనియు, పరిశీలనోపసంఘము (Invear Igaton Committee) యొక్క సభ్యుల పేర్లను సెలవునిచ్చుటపేర్లను తెలిపెడు పక్షమున కంపెనీల స్థితినిగూర్చి విచారణ చేయుమాట ఆలోచింపబడుననియు తెలియజేయబడెను

మ ఘ, వ నిజాంగారికి కరీంభాయ్ కంపెనీలవారిచే మేనేజింగు ఏజన్సినిమీయను వశము చేయబడినదేకాని మిల్లు మేనేజింగు ఏజెన్సి పనిగాదు కాబట్టి నిజాంప్రభువుగారికి మిల్లులయొక్క ఈ విసర్జ్యహానిలో జేమి ను హక్కులేదు.

ఈ తీర్మానమునకు గాని తొందరపడక సర్ ఆక్బర్ హైదరిగారు లండనునుండి తిరిగి వచ్చువరకు వేచియుండుట మంచిదని ప్రకటన ముగింపబడినది.

కొనువారు దొరకకుండుట

మిల్లుల అప్పులస్థితి

సర్ ఆక్బర్ హైదరిగారు అనుకొనినప్రకారము కరీంభాయ్ మిల్లులన్నింటిని కొనివేయుటకు పెద్ద సిండికేటును ఏర్పరుపజాలక పోయినారు. వారి ప్రయత్నములన్నియు విఫలములైనవి మిల్లులన్నియు అప్పులపాలై యుండుటచే వాటి నికొనుటకు డబ్బుగలవారు బ్రిటిషువారుగాని భారతీయులు గాని ఎవరుగాని ముందుకురానట్లు ఉన్నది రెండుమిల్లులుమాత్రమే చేతులుమారునని తెలియుచున్నది సూవర్జి వల్లభదాసు ఇండియన్ డైయింగ్ అండ్ బ్లీచింగు మిల్లులనుకోరినారు. మరియొకరు బ్రాడ్బరీమిల్లులను కోరినారు కరీంభాయ్ మిల్లులలో గొండాల్ మహారాజుగారి డిబెంచర్లమొత్తము అధికము గా గలదు. బ్యాంక్ ఆఫ్ ఇండియావారు కస్తూర్ చంద్ మిల్లుల డిబెంచరుదార్లకు ట్రస్టీలైయున్నారు ఫజల్భాయ్, పెర్ల ఇబ్రహీంపఠాన్, క్రెసెంటుమిల్లులు బలవంతముగా లిక్విడేటు చేయబడును

ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడు

మూలధనము	రూ ౩,౩౬,౫౦,౦౦౦
వసూలాయినది	౧,౬౮,౨౫,౦౦౦
నిలవ్వ	౭౦,౦౦,౦౦౦

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులో డబ్బు దాచిపెట్టుకొనువారి ఉపయోగార్థమై మేము నెలకు రూ ౧-౦-౦ రూ ౨-౦-౦ అంతేగల్గు మొత్తపు ప్రీమియములతో రూ ౫౦౦లు, రూ ౧౦౦౦లు విలువగల పాలిసీలను క్రమముగా యివ్వగలము.

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా కస్టమర్లయొక్క అనుకూలమునకై క్రొత్త సేవింగ్సు బ్యాంకును ప్రవేశపెట్టినాము అందుంచిన డబ్బును చెక్కులద్వారా తీసికొనవచ్చును.

వివరములకు **ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా** కు వ్రాయుడు.

రెసిడెన్సిరోడ్డు, హైదారాబాదు (దక్కన్)   జేమ్సుస్ట్రీటు, సికిందరాబాదు (దక్కన్).

ది

స్టార్ ఆఫ్ యిండియా

ఎ & జి అస్యూరెన్సు

కంపెనీ లిమిటెడ్

మదరాసు

రెజాంరాష్ట్రిక
బ్రాంచి
హన్మకొండ
దక్కను

స్టార్ పాలిసీ లాభములు

1. పాలిసీలు హాలీవాణెములో నివ్వబడును
2. పాలిసీలు రద్దుకానేరవు
3. శాశ్వత అశక్తత జెందినచో భీమా మొత్తమును పొందుట
4. ఆకస్మిక ప్రమాద మరణము వలన రెండింతల లాభము
5. తక్కువ ప్రీమియములు
6. ఆపాయకాల విస్తరణ

అకరణీయములగు పద్ధతుల వివరములకు కొద్ది వ్రాయుడు

ఏజంట్లు కావలెను

సంజీవన్ మికశ్చరం

కలరా, అజీర్ణము, యింకను అన్ని కడుపునొప్పులు—మీ నివృత్తికొరకు దుర్బును వెల సీసాబలెకి ౧౨ అణాలు ధరల జాబితాకును, ఇంకావివరములకును క్రింది అడ్రసుకు వ్రాయుడు —

భిక్కా కలియాంజి అండుకో,
షేక్ మెమన్ స్ట్రీటు, బొంబాయి 2

కెమిస్టులందరి షాపులలోదొరకును.

ఏజంటు —
యల్ జాధాబాల్.
స్టేషనరోడ్డు, సికింద్రాబాదు

ఆతంకనిగ్రహ మాత్రలు

ఇప్పటి బలవర్ధకౌషధములలోకెల్ల శ్రేష్ఠము

ఈమాత్రలు

అజీర్ణరోగము నను పోగొట్టును
నరములకు శక్తి నిచ్చును
జ్ఞాపకశక్తికి ముదుపదనము నిచ్చును
రక్తమును శుద్ధిజేసి వృద్ధిజేయును.
బలమును వృద్ధిజేయును
ప్రాణమునకు నూతనో త్తేజము నిచ్చును
ఇంకను అనేక లాభములు గలవి

౩౨ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦

ఇతర వివరములకు మేము ఉచితముగా తపాలా ఖర్చులు మీకు తగులకుండ పంపగలచిన్న పుస్తకము

కామశాస్త్రము

చదువుడు

ఆతంకనిగ్రహఫార్మసీ,
26 బ్రాడ్వే మద్రాసు

విత్తనములు

వర్ష, చలికాలముల కొఱకు నమ్మకమైన విత్తనములు అమ్మబడును తొందరగా ఆర్డరులు పంపుడు తోటలువేయు విషయమున సలహా ఉచితముగా యివ్వబడును

ఎం ఆర్ సిద్ధరామయ్య
తోటవ్యవసాయ నిపుణుడు
(మాజిహార్టికల్చరల్ సర్వే ఆఫీసర్ సర్కారుఆలీ)
ది పాయినీర్ హార్టికల్చరల్ యినిస్టిట్యూట్
౧౫౨, రెసిడెన్సిరోడ్డు, హైదరాబాద్.

స్వదేశీ స్టేషనరి కావలయునా?

అన్నిరకముల స్వదేశీ కాగితములును, స్టార్ ఆఫ్ ఇండియా పెన్సిళ్లును, ప్రింటింగ్ యంత్రములు మావద్ద యుండును మా షాపులో నుండును వ్యాపారస్థులకు మా పుస్తకములపై వారి పేరు అచ్చొత్తించి యిచ్చెదము పాఠశాలలనుండి జిల్లాలనుండి వచ్చు ఆర్డరులను జాగ్రత్తగా విచారించెదము ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులో జరుపవలెను

ది దక్కన్ కమర్షియల్ అండుకో
(మద్రాసు పెన్సిళ్ళ ఏజంట్లు)
గౌలిగూడ హైదరాబాదు

హాలీ కల్దారు మారకముజంత్రి

హాలీలకు కల్దారు కల్దారులకు హాలీలు మారకము ౧ అణానుండి ౩౦౦ రూపాయిల వరకు లెక్కలువేసి ప్రకటింపబడినది వ్యాపారస్థులకు చాల అవసరమైనది

వెల ౨ అణాలుమాత్రమే

గోలకొండ పత్రికాలయము హైదరాబాదు

కామినియానూనె

ప్రపంచమందు ప్రసిద్ధమైన వెంట్రుకలనూనె. దీనివలన వెంట్రుకలు బాగుగా ఎదుగును పురుక పరిశుభ్రమగును. చుండు మాయమగును. శిరస్సునకు వెంట్రుకలవృద్ధిచే నలంకారమిచ్చును. మెదడుకు చలువనిచ్చును. మనోహరమైన సువాసన నిచ్చును.

టప్పాఖర్చులు ప్రత్యేకము
పెట్టె ౧ కి వెల ౧-౦-౦
పెట్టెలు ౩ కి వెల ౨-౧౦-౦

సుగంధముల రాజు

ఓటో దిల్బహార్ రిజిస్టరుబడ

ప్రాదేశములందలి జనులకిది చాలప్రియమైన సువాసనగల అత్తరు దీనివాసన మనోహరముగనుండును చాలకాలమువరకు వాసనపట్టుకొని యుండును నీచేతిరుమాలుపై కొన్నిచుక్కలను వేసికొనిన అనేకదినములవరకు నీవు దాని సువాసనను ఆనందింపగలవు ఈదినమే ఒకసీసా తీసికొని పరీక్షించుము

వీ పీ ఖర్చులుప్రత్యేకము
పావుఔన్సు వెల ౧-౪-౦
౧ డ్రాము వెల ౦-౨-౦

సోలుఏజెంట్లు — ఆంగ్లో ఇండియన్ డ్రగ్గు అండ్ కెమికల్ కంపెనీ
285 జుమ్మామసీదు
పోస్టుబాక్సు 2082 బొంబాయి

వర్తకులకు లాభము

గోలకొండ పత్రిక యందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభముపొందుడు ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగాప్రచారముచేయుచున్నది ప్రకటనరేట్ల వివరములకు — మేనేజరు గోలకొండపత్రిక హైదరాబాదు, అని వ్రాయుడు

కోలు, ఖుబూలియతులు

ఇచ్చి పుచ్చుకొనువారికి అనుకూలముగునట్లు మంచి షర్తులు చేర్చి, అందముగు కాగితముపై ముద్రించబడినవి. ౧౦౦ కి రు ౩ లు. టప్పాఖర్చులు ప్రత్యేకము

ప్రాంసరీనోట్లు

బలిష్ఠమగు కాగితమున ముద్రించబడినవి.

౧౦౦ కి రు ౨ లు టప్పా ఖర్చులువేరు

మరిన్ని, ఇతర ముద్రణపనులు సిద్ధముచేయబడును

రశీదు ఫారములు, చెక్కు ఫారములు దరఖాస్తు ఫారములు, టికటు బుక్కులు, అప్పుపత్రములు మొదలగునవి ఆర్డరు ప్రకారము సిద్ధముచేసి యివ్వబడును

గోలకొండముద్రాక్షరశాల
తూర్పుబజారు, హైదరాబాదు

శ్రీలక్ష్మి పండ్లపొడి

పండ్లను శుభ్రము చేయుటమేగాక పండ్లనొప్పులు,చిగుళ్లు వాపులు నోటియందుండు దుర్వాసన వగైరా అన్ని నోటివ్యాధులు పోగొట్టును ఒకసారి వాడిచూడుడు వ్యాపారస్థులకు వేరేవెలలకు యివ్వబడును ఇందులో ఉప్పురకము, తీపిరకము అని రెండురకాలు ఉన్నవి పొట్లం ౦-౧-౦ పౌను రు౧-౧౪-౦
పి ఎల్ నారాయణ్ అండుకో సోల్ ఏజంటు
శ్రీ లక్ష్మి టూతుపౌడరు అండు కమిషన్ ఏజంట్సు ముక్తియార్ బాగ్, తూర్పుబజారు హైదరాబాదు-దక్కన్

డాంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన

బలహీనతను పోగొట్టును

బిడ్డలకు బలమునిచ్చి

సౌఖ్యము గలిగించును

ఒకబుడ్డి వెల ౧ రూపాయి
పోస్టుఖర్చులు ౯ అణాలు
ఎల్లచోటులందును దొరకును

K T DONGRE & Co.
GIRGAUM BOMBAY

మాదిరి మందులను చూచి మోసపోకుడు

SOVEREIGN-REMEDY
AMRUTANJAN
Best Indian Pain Balm
Amrutanjan Depots
BOMBAY MADRAS

అమృతాంజనము

అన్ని నొప్పులకును. పోట్లకును శ్రేష్ఠమైన భారతీయౌషధము.

ఏజంట్లు —గోవర్ధనదాసు గోపాలదాసు
ఇస్లామియాబజారు, హైదరాబాదు [దక్కన్]

అమృతాంజనం డిపో,
బొంబాయి, మదరాసు, కలకత్తా

REG No N 45

Reg No. M 2185

STAMP

Printed and published by G Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.